# అభివృద్ధి నిరోధకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- బీఆర్‌ఎస్‌కు వేసిన ఓటుతో అభివృద్ధిని కండ్ల చూస్తున్నం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరికలు



సూర్యాపేట టౌన్ : బీఆర్‌ఎస్‌లో చేరికల సందర్భంగా మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 5 : 2014, 2018 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి వేసిన ఓటుతో అభివృద్ధిలో జరిగిన మార్పులను ప్రజలంతా కండ్లారా చూస్తున్నారని.. కేవలం పదేండ్ల పాలన లోనే ప్రశాంత వాతావరణంలో ఐక్యతను పెంచుకుంటూ అన్ని ప్రాంతాల రూపురేఖలు మార్చుకున్నామని.. అందుకే ఈ ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్‌ను ఆదరించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని జీర్ణించుకోలేక.. పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కుట్రలు చేసేందుకు ద్రోహులంతా ఏకమై రాక్షస రాజకీయాలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. అటువంటి విపక్ష నాయకుల కుట్రలను చేధించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని.. అభివృద్ధి నిరోదకులకు విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డులో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ పట్టణాధ్యక్షుడు శేషగాని నరేశ్‌గౌడ్ తన అనుచరులతో అలాగే చివ్వెంల మండలానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 250 మంది ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరినీ మంత్రి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పాలకుల హయాంలో అన్ని విధాలుగా ఆగమైన సూర్యాపేటను సీఎం కేసీఆర్ సారథ్యంలో జిల్లా కేంద్రంగా మార్చుకుని ఎవరూ ఊహించని విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటున్నట్లు చెప్పారు. 2014 నుంచి నిరంతర విద్యుత్, పుష్కలంగా తాగు, సాగు నీరు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వంటి వినూత్న రీతిలో అందిస్తున్న సంక్షేమాలతో అన్ని ప్రాంతాల వాసులు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. అరవై ఏండ్లకు పైగా పాలించి అన్ని విధాలుగా ఆగం చేసిన ఆయా పార్టీలు అతి తక్కువ సమయంలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి తట్టుకోలేక విషం కక్కుతున్నట్లు చెప్పారు. అభివృద్ధి నిరోధకులైన కాంగ్రెస్, బీజేపీ, చోటామోటా పార్టీలు కొత్తగా ఇప్పుడేదో చేస్తామంటే ప్రజలంతా నమ్మడం అటుంచి నవ్వుకుంటున్నారన్నారు. విపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే అన్ని వర్గాల ప్రజలు ఆయా పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. రాబోవు రోజుల్లోనూ మరింత ఐక్యతను పెంచుకుంటూ నిరంతర అభివృద్ధి పాలన కొనసాగించుకుందామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, జూలకంటి జీవన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు గౌడ్, నాయకులు బత్తుల ఝాన్సీ రమేశ్, కల్లేపల్లి మహేశ్వరి, ధశరథ, గాలి సాయికిరణ్, చల్లా లక్ష్మీకాంత్, బత్తుల జానీయాదవ్, వెంపటి సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ మరింత బలోపేతానికి కృషి చేయాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరిక



గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 5 : పట్టణంతోపాటు వివిధ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్‌లోకి భారీగా వచ్చి చేరుతున్నారు. కాంగ్రెస్, సీపీఎం, బీజేపీకి చెందిన సుమారు 450 మంది ఆదివారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో సమన్వయంతో బీఆర్‌ఎస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అన్నభీమోజు నాగార్జునాచారి, విశ్వబ్రాహ్మణ సంగం మండలాధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వరాచారి, నాయకులు కొండోజు మల్లికార్జునాచారి, యాదగిరి, నాగాచారి, వెంకటాచారి, రమేశ్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నల్లగొండను చీకట్లోకి నెట్టేందుకు కోమటిరెడ్డి ప్రయత్నం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- 32, 46 వార్డుల నుంచి బీఆర్‌ఎస్‌లో పెద్దఎత్తున చేరికలు



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ నాయకుడు చెరుకు సుధాకర్

రామగిరి, నవంబర్ 5 : నల్లగొండను చీకట్లోకి నెట్టేందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతున్నాడని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నుంచి స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపాల్టీలోని 32, 46 వార్డుల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 500 మంది నాయకులు, కార్యకర్తలు డాక్టర్ చెరుకు సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ హామీతో నల్లగొండ సర్వాంగ సుందరంగా రూ.1,350 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంకా రూ.900కోట్ల అభివృద్ధి పనులు కొనగుతున్నాయని, ఈ పనుల కొనసాగాలంటే మరోసారి నల్లగొండలో గులాబీ జెండా ఎగురాల్సి ఉందన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినా కోమటిరెడ్డి నల్లగొండను ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. నల్లగొండ ప్రజలు తిరస్కరిస్తే ఇక్కడి నుంచి పారిపోయిన కోమటిరెడ్డి మళ్లీ వచ్చి ఓట్లు అడిగేందుకు సిగ్గుండాలని మండిపడ్డారు. డాక్టర్ సుహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు రహీంఖాన్, కిరణ్‌రెడ్డి, సింగారపు విజయ్, పాలకూరి సైదులుగౌడ్, సైదమ్మ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం

- **దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**
- **కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు**

దేవరకొండ రూరల్, నవంబర్ 5 : అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, సీపీఐకి చెందిన 200 కుటుంబాలు, బద్యానాయక్ తండా పంచాయతీ పరిధిలోని తెల్లావులతండా నుంచి 100 కుటుంబాలు, కమలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు ఆదివారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కేసీఆర్ చేపట్టిన సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాల నుంచి భారీగా బీఆర్‌ఎస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బీల్యానాయక్, జడ్పీటీసీ సలహాదారు మారుపాక సురేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, ఎంపీటీసీ బద్యానాయక్, హన్మంత్ వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు బీఆర్‌ఎస్‌దే

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- అనుముల, తిరుమలగిరి(సాగర్) నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు



హాలియాలో యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, నవంబర్ 5 : తెలంగాణ ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో జరిగిన ఏ ఎన్నికలోనైనా బీఆర్‌ఎస్‌దే గెలుపని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం అనుముల మండలం కొత్తపల్లి, కోసలమర్రి, పులిమామిడి, తిరుమలగిరి(సాగర్) మండలంలోని సఫావత్ తండాకు చెందిన 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. గడిచిన రెండున్నరేండ్లలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే 2వేల కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమం చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, కడారి అంజయ్య, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకట్వేర్లు, ఎంపీపీ సలహాదారు ఆవుల పురుషోత్తం, పిడిగం నాగయ్య, హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, నాయకులు యడవల్లి మహేందర్‌రెడ్డి, ఎన్నమల్ల సత్యం, పోశం శ్రీనివాస్‌గౌడ్, వడ్డె సతీశ్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, మాలె వెంకట్‌రెడ్డి, సైదాచారి, సురభి రాంబాబు పాల్గొన్నారు.

# మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు



సంస్థాన్‌నారాయణపురం : గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 5 : మునుగోడు గడ్డపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 30 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, గ్రామశాఖల అధ్యక్షులు వీరమళ్ల జంగయ్య, బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు నలపరాజు రమేశ్, నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, వీరమళ్ల వెంకటేశం, స్వామి, సీతారాంరెడ్డి, సత్తయ్య, మహేశ్ పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులు మదనబోయిన పరమేశ్, మేక నవీన్‌రెడ్డి, సింగపంగ అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో మేకల నాగిరెడ్డి, నకరేకంటి సతీశ్, బొడ్డు లింగస్వామి, నాంపల్లి నాగరాజు ఉన్నారు.

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఏరుకొండ రఘు, యాదయ్య, యాదగిరి, వెంకటేశ్, చిట్టిమల్ల భిక్షపతి, నీలకంఠం శ్రీను, ఏరుకొండ నరేశ్ తోపాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.